ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 21.03.2026 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఆధునిక, ప్రగతిశీల భావజాలాన్ని అనుసరిస్తూనే భారతదేశ సమున్నత సాంస్కృతిక వారసత్వాన్ని గుర్తు ఉంచుకోవాలని ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ పిలుపునిచ్చారు.

2. ఇంధన, ఆహార వనరులలో కొరత ఏర్పడే అవకాశం భారతదేశంలో లేదని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పేర్కొన్నారు.

3. దేశాభివృద్ధి కోసం ఆర్థిక, పర్యావరణ రంగాల మధ్య సమతుల్యత అవసరమని కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ అన్నారు.

4. ఈరోజు దేశ వ్యాప్తంగా ఈద్-ఉల్-ఫితర్ పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు.

**DAY-VP MAHA VISIT**

ఆధునిక, ప్రగతిశీల భావజాలాన్ని అనుసరిస్తూనే భారతదేశ సమున్నత సాంస్కృతిక వారసత్వాన్ని మర్చిపోకుండా ఉండాలని విద్యార్థులకు ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ సూచించారు. నాగ్ పూర్ లోని డాక్టర్ హెడ్గెవార్ స్మృతి మందిరంలో ఈరోజు జరిగిన 29వ జాతీయ యువజన పార్లమెంటులో ఉప రాష్ట్రపతి పాల్గొన్నారు. వికసిత భారత నిర్మాణంలో యువకులు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. అంతర్జాతీయ వివాదాలను ప్రస్తావిస్తూ, చర్చల ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయని ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు.

మహారాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, మహారాష్ట్ర మంత్రి చంద్రశేఖర్ బవంకులే, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 'భారతీయ భాషలు, వికసిత భారత్- 2047' అనే అంశంపై ఈరోజు నాగపూర్ లో ప్రారంభమైన జాతీయ యువజన పార్లమెంటు 4 రోజులపాటు కొనసాగుతుంది.

**NSD**

**RAJNATH SINGH-UTTARAKHAND**

ఇంధన వనరులు, ఆహార వనరులలో కొరత భారత దేశంలో ఏర్పడే అవకాశం లేదని కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు. ఉత్తరాఖండ్ రాష్ట్ర ప్రభుత్వం నాలుగేళ్ల పదవీకాలం పూర్తి చేసిన సందర్భంగా హల్ ద్వానీ లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రపంచం వనరుల కొరతను ఎదుర్కొనే అవకాశాలున్నాయన్న వార్తల నేపథ్యంలో అలాంటి పరిస్థితి భారతదేశానికి ఎదురుకాదని రాజ్ నాథ్ సింగ్ అభిప్రాయపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమర్ధవంతమైన నాయకత్వం కారణంగా భారత దేశంలో అలాంటి సంక్షోభాలు ఎదురుకావని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో నెలకొన్న వివాదాల కారణంగా ప్రపంచం సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొంటోందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు. పశ్చిమాసియాలో కొనసాగుతున్న దాడులు భారతదేశానికి మాత్రమే కాకుండా యావత్ ప్రపంచానికి ఆందోళన కలిగిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. చర్చల ద్వారా సమస్యలు పరిష్కారమవుతాయని భారతదేశం భావిస్తోందని ఆయన అన్నారు.

**S/B - Rajnath Singh**

**NSD**

**DAY PREZ - MATHURA**

గత మూడు రోజులుగా ఉత్తరప్రదేశ్ లో పర్యటిస్తున్న రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఈరోజు మధుర జిల్లా గోవర్ధన్ లోని దాన్ ఘాటీ దేవాలయాన్ని సందర్శించి, ప్రార్థనలు నిర్వహించారు. ఢిల్లీ కి బయలుదేరడానికి ముందు సంప్రదాయబద్ధంగా చేసే గోవర్ధన పరిక్రమను రాష్ట్రపతి పూర్తి చేశారు. రాష్ట్రపతి మూడు రోజుల పర్యటనలో మొదటి రోజైన గురువారం అయోధ్యలో రామ జన్మభూమి దేవాలయాన్ని సందర్శించారు. తర్వాత ఇస్కాన్ దేవాలయంలో, బృందావనంలోని ప్రేమ మందిరంలో పూజలు నిర్వహించారు. రామకృష్ణ మిషన్ సేవాశ్రమంలో

నిన్న నూతనంగా ఆంకాలజీ విభాగాన్ని రాష్ట్రపతి ప్రారంభించారు. క్యాన్సర్ రోగులకు సేవలు అందించేందుకు ఈ విభాగాన్ని ఏర్పాటు చేశారు.

**NSD**

## JITENDRA-SUMMIT

వైద్య పరికరాల తయారీలో భారతదేశాన్ని ప్రపంచ స్థాయి కేంద్రంగా మార్చడమే లక్ష్యమని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. న్యూఢిల్లీలో ఒక ప్రముఖ ఆంగ్ల మీడియా సంస్థ నిర్వహించిన ఆరోగ్య పరిరక్షణ సదస్సులో ఆయన ప్రసంగించారు. వైద్య పరికరాల తయారీ ద్వారా దిగుమతులను తగ్గించి ఎగుమతులను పెంచవచ్చని డాక్టర్ సింగ్ ఆశాభావం వ్యక్తం చేశారు. భారతదేశం ఒక శక్తిమంతమైన ఫార్మా ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతోందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. గత దశాబ్ద కాలంలో భారత ఆరోగ్య సంరక్షణ రంగం దిగుమతులపై ఆధారపడే స్థాయి నుండి స్వదేశీ సామర్థ్యాలను పెంచుకునే దిశగా అద్భుతమైన మార్పును సాధించిందని వివరించారు.

**NSD**

**UTTARAKHAND BHUPENDRA YADAV**

దేశాభివృద్ధి కోసం ఆర్థిక, పర్యావరణ రంగాల మధ్య సమతుల్యత అవసరమని కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ అభిప్రాయపడ్డారు. అంతర్జాతీయ అటవీ దినోత్సవం సందర్భంగా డెహ్రాడూన్ లో రెండు రోజుల జాతీయ కార్యశాల ప్రారంభ సమావేశంలో కేంద్ర మంత్రి ఈరోజు పాల్గొన్నారు. ఈ రెండు రంగాల్లో సమతుల్య ధోరణికి వైజ్ఞానిక దృక్కోణం అవసరమని ఆయన పేర్కొన్నారు. ప్రకృతి వనరుల పరిరక్షణకు భారతదేశం అంకితభావంతో ఉందని మంత్రి భూపేందర్ యాదవ్ చెప్పారు.

**(S/B- Bhupendra Yadav)**

అటవీ సంపద పరిరక్షణ కోసం ప్రకృతి కి ప్రాధాన్యత ఇచ్చే విధానాన్ని అవలంబించడం అవసరమని ఆయన అన్నారు. 2014 తో పోలిస్తే ప్రస్తుతం దేశంలో అటవీ విస్తీర్ణం 13,669 చదరపు కిలోమీటర్ల మేర పెరిగిందని మంత్రి వివరించారు.

**NSD**

## PREZ-VP-PM EID

ఈరోజు దేశవ్యాప్తంగా ఈద్-ఉల్-ఫితర్ పండుగను జరుపుకుంటున్నారు. ఈ పండుగ రంజాన్ ఉపవాస మాసం ముగింపును సూచిస్తుంది. ఈ సందర్భంగా ప్రజలు సాంప్రదాయ దుస్తులు ధరించి ఈద్గాలు మసీదులలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఢిల్లీలో, జామా మసీదు, ఫతేపురి మసీదుషాహీ ఈద్గాలలో ప్రత్యేక ఈద్ ప్రార్ధనలు జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

**NSD**

## J&K-EID UL FITR

పవిత్ర రంజాన్ మాసం ముగింపును పురస్కరించుకుని జమ్ము కశ్మీర్ వ్యాప్తంగా ఈద్-ఉల్-ఫితర్ వేడుకలను ఈరోజు ప్రజలు భక్తి శ్రద్దలతో ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్నారు. జమ్మూ ప్రాంతంలోని మసీదులు, ఈద్గాలలో వేలాది మంది భక్తులు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా జమ్మూ కశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

**NSD**

## PM-IRAN PREZ

ఇరాన్ అధ్యక్షుడు డా.మసూద్ పెజెష్కియాన్ తో ఈరోజు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంభాషించారు. పెజెష్కియాన్ కు మోదీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పండుగ పశ్చిమాసియాలో శాంతిని, స్థిరత్వాన్ని, సౌభాగ్యాన్ని అందజేయాలన్న ఆకాంక్షను ఇరువురు నేతలు వ్యక్తం చేశారు. ప్రాంతీయ స్థిరత్వాన్ని, ప్రపంచవ్యాప్తంగా సరఫరాలను దెబ్బ తీసేవిధంగా పశ్చిమాసియా ప్రాంతంలో మౌలిక సదుపాయాలపై దాడులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సామాజిక మాధ్యమ పోస్టులో ఖండించారు. ఇరాన్ లోని భారతీయుల భద్రతకు సహకారం అందిస్తున్న ఇరాన్ కు మోదీ ధన్యవాదాలు తెలిపారు.

**NSD**

## EDUCATION-DEEP TECH SUMMIT

డీప్-టెక్ ఆవిష్కరణలలో భారతదేశాన్ని ప్రపంచ శక్తి కేంద్రంగా అభివృద్ధి చేసే లక్ష్యంతో విద్యా మంత్రిత్వ శాఖ ఈరోజు నుండి ముంబైలో 'భారత్ ఇన్నోవేట్స్ డీప్-టెక్ ప్రీ-సమ్మిట్'ను నిర్వహిస్తోంది. ఈ సదస్సుకు దేశవ్యాప్తంగా మూడు వేలకు పైగా దరఖాస్తులు అందగా, ఎంపిక చేసిన సుమారు 137 ఆశాజనకమైన డీప్-టెక్ స్టార్టప్‌లు ఈ రెండు రోజుల సదస్సులో పాల్గొంటున్నట్టు మంత్రిత్వ శాఖ తెలిపింది. అడ్వాన్స్ డ్ కంప్యూటింగ్, అంతరిక్షం, రక్షణ తదితర 13 కీలక సాంకేతిక రంగాలలోని ఆవిష్కరణలను ఈ సదస్సు ప్రదర్శిస్తుందని కూడా మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ కార్యక్రమానికి ప్రధాన శాస్త్రీయ సలహాదారు ప్రొఫెసర్ అజయ్ కుమార్ సూద్, సీనియర్ ప్రభుత్వ అధికారులు, విద్యావేత్తలు, పారిశ్రామికవేత్తలు కూడా హాజరవుతున్నారు.

**NSD**

**IMD WEATHER**

ఒడిశా, పశ్చిమ బెంగాల్, సిక్కింలలో ఈరోజు ఉరుములు మెరుపులతో కూడిన వడగళ్ల వాన కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఈ మేరకు నారింజ రంగు ప్రమాద హెచ్చరికను జారీ చేసింది. ఈరోజు బీహార్, తూర్పు ఉత్తరప్రదేశ్, జార్ఖండ్, తెలంగాణ విదర్భలలో కూడా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తుందని వాతావరణ శాఖ పేర్కొంది.

**NSD**

**TRUMP- IRAN WAR END**

ఇరాన్‌తో జరుగుతున్న సైనిక చర్యను ముగించే దిశగా యోచిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య పరస్పర దాడులు కొనసాగుతున్న సమయంలో నటాంజ్‌లోని అణు కేంద్రంపై దాడి జరిగినట్లు ఇరానియన్ మీడియా పేర్కొన్న నేపథ్యంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. వాషింగ్టన్ తన లక్ష్యాలను చేరుకోవడానికి దగ్గరగా ఉందని ట్రంప్ ఒక సోషల్ మీడియా పోస్ట్ లో వివరించారు. అయితే, నాలుగు వారాలుగా కొనసాగుతున్న ఈ యుద్ధ లక్ష్యాల విషయంలో అమెరికా అస్థిరమైన సంకేతాలను ఇస్తోంది. ఒకవైపు యుద్ధాన్ని ముగించాలని ట్రంప్ అంటుంటే, మరోవైపు అదనపు అమెరికా

దళాలు ఆ ప్రాంతానికి చేరుకోవడం గందరగోళానికి దారితీస్తోంది. మరోవైపు ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాఘీ స్పందిస్తూ... కేవలం తాత్కాలిక కాల్పుల విరమణ కాకుండా, యుద్ధం పూర్తిగా, శాశ్వతంగా ముగిసిపోవాలని స్పష్టం చేశారు. అమెరికా-ఇజ్రాయెల్ దాడులను చట్టవిరుద్ధమైన దురాక్రమణగా ఆయన పేర్కొన్నారు. ఏదైనా పరిష్కారం కుదరాలంటే భవిష్యత్తులో మళ్లీ దాడులు జరగవనే గ్యారెంటీ ఉండాలన్నారు.

**NSD**

## GOVT-LPG

రాష్ట్రాలకు వాణిజ్య ఎల్‌పీజీ కేటాయింపులను కేంద్ర ప్రభుత్వం మరో 20 శాతం పెంచింది. దీంతో మొత్తం కేటాయింపు 50 శాతానికి చేరుకుంది. ఈ అదనపు గ్యాస్‌ను హోటళ్లు, రెస్టారెంట్లు, ధాబాలు, పారిశ్రామిక క్యాంటీన్లు, పాల డైరీలకు సరఫరా చేస్తారు. దేశంలో పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ కొరత లేదని, ప్రజలు ఆందోళన చెందవద్దని పెట్రోలియం మంత్రిత్వ శాఖ తెలిపింది. అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్రాలను కోరింది. పట్టణ ప్రాంతాల్లోని వాణిజ్య వినియోగదారులు ఎల్‌పీజీ నుండి పీఎన్‌జీ కనెక్షన్లకు మారాలని ప్రభుత్వం సూచించింది.

**NSD**

**SAUDI ARABIA-SERVICES**

సౌదీ అరేబియాలోని భారత రాయబార కార్యాలయం దమ్మాం, జుబైల్, హైల్ ప్రాంతాల ప్రవాస భారతీయులకు ఈరోజు దౌత్య పరమైన సేవలను అందించింది. తమ కార్యాలయాన్ని సంప్రదించే ప్రవాస భారతీయులకు దౌత్య పరమైన సేవలను సమర్ధవంతంగా అందజేసినట్టు భారత రాయబార కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది.

**NSD**

**SHUKLA::HC DP-I 21.03.2026**

## DAY VP-MAHA VISIT

Vice President C.P. Radhakrishnan has urged students while following a modern and progressive mindset they should not forget the rich and diverse cultural heritage of our country. Vice President C.P. Radhakrishnan was addressing the 29th National Youth Parliament at the Maharshi Vyas Auditorium in Dr. Hedgewar Smriti Mandir in Reshimbagh at Nagpur today.

While stressing participation of youths in Develoed India, Vice President called upon the youth to uphold the integrity of the Tricolor and ensure its continued glory in a 'Developed India' by the year 2047.
He further emphasized that, as the world currently grapples with the specter of global conflict, the only viable solution lies in dialogue and discourse. Highlighting the significance of the city of Nagpur, Mr.Radakrishanan noted that it was in this very historic city, in 1925, that Keshav Baliram Hedgewar founded the Rashtriya Swayamsevak Sangh (RSS). The event was attended by Governor of Maharashtra Jishnu Dev Sharma, Nagpur's Guardian Minister Chandrashekhar Bawankule, and a large gathering of students.

The 4 Day Indian Youth Parliament begins today in Nagpur centred around theme ' Indian Languages & Viksit Bharat@2047'. The participants will dwell upon the issues relating to this theme through discussion, papaer presentations.

**DHANANJAY WANKHEDE/NAGPUR/MAIL/1332**

**TRIPTI EP-I 21.03.2026**

**SAUDI ARABIA-SERVICES**

Embassy of India in Saudi Arabia is providing consular and attestation services to the Indian diaspora at Dammam, Jubail and Hail today. In a social media post, the Embassy said that the consular issues of the Indian diaspora visiting the centre are being addressed satisfactorily.

**<><>AMAN/1534**

**SHUKLA:: GOPAL DP-I 21.03.2026**

**DAY PREZ - MATHURA**

On the third and final day of her visit to Uttar Pradesh, President Droupadi Murmu today visited Danghati Temple in Goverdhan in Mathura district and offered prayers. The President also undertook the traditional Govardhan Parikrama, before returning to Delhi. The three-day visit of President Murmu to Uttar Pradesh began on Thursday with the darshan of the Ram Janmabhoomi temple in Ayodhya. After that, she offered prayers at Iskcon temple and the Prem Mandir in Vrindavan. The President also inaugurated the new Oncology Block of Ramakrishna Mission Sevashram yesterday, which is aimed at strengthening cancer care facilities in the

region.

**DIPENDRA/MATHURA/1237**

**SHUKLA::HC DP-I 21.03.2026**

**UTTARAKHAND BHUPENDRA YADAV**

Union Minister for Environment, Forest and Climate Change Bhupender Yadav has emphasized the need for a balanced approach between economy and ecology for the country's development. Addressing the inaugural session of a two-day national workshop in Dehradun today on the occasion of International Day of Forests, he said that achieving this balance requires a science-based approach.

**(S/B- Bhupendra Yadav)**

In his address, the Minister highlighted India's commitment and achievements in nature conservation. He stressed the importance of adopting a "nature-first" approach in conservation efforts, stating that only by embracing harmonious coexistence with nature can the Earth remain livable. In a tweet message, the Minister also informed that the country's forest cover has increased by 13,669 square kilometers compared to 2014. The forest area has grown from 701,673 square kilometers in 2014 to 715,342 square kilometers in 2026. He further noted that the country's carbon sink from forest and tree cover has risen from 1.97 billion tonnes of $CO_2$ in 2014 to 2.29 billion tonnes of $CO_2$.

**Sakshi Singh, Dehradun, MAIL, 1338**

**TRIPTI EP-I 21.03.2026**

**GOVT-LPG**

The Government has approved another 20 per cent allocation of commercial LPG to States, which would take overall allocation to 50 per cent including 10 per cent allocation based on ease of doing reforms for PNG expansion. This additional percentage of allocation shall be given on priority to sectors like restaurants, dhabas, hotels, industrial canteens, dairy, subsidised canteens and others run by State or local bodies. The government has assured citizens that there is no shortage of petrol, diesel, or LPG, urging people not to panic as it strengthens response measures amid tensions in West Asia. In a statement, the Ministry of Petroleum and Natural Gas said, Domestic LPG Production from refineries has been increased. The Ministry said, City Gas Distribution have been advised to

Prioritise PNG Connections for Commercial Establishments. Apart from this, Commercial LPG consumers in major cities and urban areas are advised to switch to PNG. The government has asked states to take strict action against hoarding and black marketing. The Ministry said, raids continue across states and UTs to check LPG hoarding and black marketing

The Ministry of Ports, Shipping and Waterways has said, it is closely monitoring shipping movements, port operations, safety of Indian seafarers and continuity of maritime trade. It said, all Indian seafarers in the region are safe, with no incidents involving Indian-flagged vessels reported in the past 24 hours. The Ministry said that a total of 22 Indian-flagged vessels with 611 Indian seafarers remain in the western Persian Gulf region and DG Shipping is monitoring the situation. It said, more than 500 Indian seafarers have already been brought back safely apart from this, 15 Indian crew members of MT Safesea Vishnu safely return to India from Iraq.

**<><><> AMAN/1754**

**TRIPTI EP-II 21-03-26**

**TRUMP- IRAN WAR END (includes EP-II story- IRAN-WAR END )**

U.S. President Donald Trump has said the US is considering winding down its military operation against Iran, as Iran and Israel traded attacks and Iranian media reported a strike on the nuclear facility in Natanz.

In a social media post, Trump said Washington was close to meeting its objectives and indicated that other countries should take the lead in securing the Strait of Hormuz, warning that any disruption could trigger a global energy shock. The U.S. administration has sent mixed signals on its war aims, now in its fourth week, leaving allies struggling to respond. Within 24 hours, Trump suggested the conflict could wind down even as additional U.S. forces moved to the region on a mission whose goals were not immediately clear.

Meanwhile, Iranian Foreign Minister Seyed Abbas Araghchi said Iran seeks a complete, comprehensive and lasting end to the war, rejecting a ceasefire. He described US-Israeli strikes as an illegal, unprovoked act of aggression and urged the international community to act. The Iranian Foreign Minister Seyed said, any resolution must include guarantees against future attacks and compensation, adding that the United States has yet to show readiness for a genuine settlement. He said Tehran is ready to

facilitate Japanese vessels through the Strait of Hormuz. Araghchi also warned the United Kingdom of a response if its involvement escalates, criticising Prime Minister Keir Starmer for allowing U.S. use of British bases. Meanwhile, UK Home Secretary Yvette Cooper cautioned Iran against targeting British interests, warning of further escalation.

**JPG/AGENCIES/ 1750**

**TRIPTI EP-I 21-03-2026**

**JITENDRA-SUMMIT**

Union Minister of Science and Technology Dr Jitendra Singh has said, India is emerging as a Robust pharma economy. Addressing a gathering at the Healthcare Summit organised by a English media house in New Delhi today, Mr Singh said, India's healthcare and medtech ecosystem is undergoing a major shift, with a strong focus on global quality benchmarks, indigenous innovation, and integration of research with industry. Mr Singh said, over the past decade, India has witnessed a remarkable transformation in health care, moving from a largely import-dependent system to one driven by indigenous capabilities. The Minister further said, initiatives like the Anusandhan, National Research Foundation and the Maha MedTech Mission are strengthening the research ecosystem by connecting laboratories with clinical applications. He said, India aims to become one of the top global manufacturing hubs in this sector, reducing import dependence while boosting exports.

<<>>**AKSHIT/ 1757**

**TRIPTI::RZ EP-I 21.03.2026**

**RAJNATH SINGH-UTTARAKHAND**

Union Defence Minister Rajnath Singh has said, the world is going through a period of crisis, with conflicts prevailing in several regions. He said that the ongoing attacks in West Asia are a matter of concern not only for India but for the entire world. On the possible energy and food crisis arising from the ongoing conflict in West Asia, he said that under the leadership of Prime Minister Narendra Modi, the country has largely been safeguarded from such crises so far. He was addressing a programme in Haldwani in Uttarakhand on the completion of four years of the state government.

**[ S/B - Rajnath Singh ]**

Mr. Singh said, India has taken a clear stand on the issue, emphasizing that a solution should be found through dialogue and diplomacy.

<><><><> **Sakshi Singh/ Dehradun/ MAIL/ 1605**

**PM-IRAN PREZ**

Prime Minister Narendra Modi today spoke with the Iranian President Dr. Masoud Pezeshkian and conveyed Eid and Nowruz greetings. Both the leaders expressed hope that this festive season brings peace, stability and prosperity in West Asia. In a social media post, Prime Minister Modi condemned attacks on critical infrastructure in the region, which threaten regional stability and disrupt global supply chains. He reiterated the importance of safeguarding freedom of navigation and ensuring that shipping lanes remain open and secure. Mr Modi appreciated Iran’s continued support for the safety and security of Indian nationals in Iran.